క్లుప్తంగా...

నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం



సమస్యలు తెలుసుకుంటున్న విద్యుత్ సిబ్బంది

జగద్గిరిగుట్ట: వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడమే తమ లక్ష్యమని జగద్గిరి గుట్ట విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ సీహెచ్ రాధా కిషన్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకు న్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే సంక్షేమ పథకాలు



చెక్కులు పంపిణీ చేస్తున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్: పేదల కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ నియోజ కవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు లబ్ధి దారులకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరూ పథకాలను సది్వనియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మారావు, గణేష్, షేక్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి చిత్తారమ్మ ఆలయంలో నవరాత్రోత్సవాలు

సుభాష్‌నగర్: సోమవారం నుండి 11 రోజుల పాటు గాజులరామారంలోని చిత్తారమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కూన అంత య్యగౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 11 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంక రణ చేసి, కుంకుమార్చనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేసి పూజలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక భరోసా



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాస్ విజయ, పరుశ బాలమల్లేశ్ యాదవ్, రూపావతి సాసుపల్లి, యేశాల కృష్ణవేణి, సింగిరెడ్డి రమాదేవిలకు రూ.3.50 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదా రులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రెండు బస్సులు ఢీ

19 మంది ఉద్యోగులకు గాయాలు



దుండిగల్: ముందుగా వెళ్తున్న ఓ ప్రైవేటు పరిశ్రమ బస్సును వెనుక నుంచి వచ్చిన మరో ప్రైవేటు బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 19 మంది ఉద్యోగులు స్వల్పం గా గాయపడ్డారు. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బొంతపల్లిలోని హానర్ పరిశ్రమకు చెందిన ప్రైవేట్ బస్సు శనివారం ఉదయం గండిమైసమ్మ చౌరస్తా నుంచి ఉద్యోగులను తీసుకుని పరిశ్రమకు వెళ్తుంది. ఈ క్రమంలో చర్చి గాగిల్లాపూర్ కమాన్ సమీపంలో బస్ డ్రైవర్ ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో పాటు నెమ్మదిగా వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఎంఎస్ఏ పరిశ్రమకు చెందిన మరో బస్సు వెనుక నుంచి ముందు బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముందు వెళ్తున్న హానర్ పరిశ్రమకు చెందిన నలుగురు, వెనుక వస్తున్న ఎంఎస్ఎన్ పరిశ్రమకు చెందిన 15 మంది ఉద్యోగులు స్వల్పంగా గాయపడ్డారు. వీరిని 108 ద్వారా కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



పూలు పేర్చి.. బతుకమ్మ ఆడి



బతుకమ్మతో చిన్నారి

సాక్షి – ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు, మహిళలు
- ఆకట్టుకునేలా చిన్నారుల వేషధారణ

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... శ్రీ గౌరీ నా ఇంట ఉయ్యాలో.. వెలసి ఆడిందమ్మ ఉయ్యాలో.. కలిసి రారండమ్మా ఉయ్యాలో అంటూ పాటలు పాడుకుంటూ ఆ ప్రాంతమంతా బతుకమ్మ సంబరాల వేడుకలు ఒకరోజు ముందుగానే జరుపుకుంటూ ఉత్సాహంగా గడిపారు. గాజులరామారం చిత్తారమ్మ దేవి నగర్‌లోని ఎస్. పి. ఆర్ గ్లోబల్ స్కూల్ –సాక్షి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వివిధ కాలనీలకు సంబంధించిన మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో వచ్చి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఆటపాటలతో పల్లెటూరు వాతావరణం కనిపించింది. స్కూల్ విద్యార్థులు తమదైన శైలిలో వివిధ వేషాధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం బతుకమ్మలతో వచ్చిన వారికి స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి జ్యోతి శ్రీకి బహుమతి అందజేయగా, కరస్పాండెంట్ చైతన్య రెడ్డి నవ్యకు, ప్రిన్సిపాల్ గ్లోరీ విల్సన్ సింధూకి చీరలను అందజేశారు.

సుభాష్ నగర్



బతుకమ్మలతో వస్తూ..



సింధూకి మూడవ బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ గ్లోరీ విల్సన్



బతుకమ్మలతో చిన్నారులు



జ్యోతిశ్రీకి మొదటి బహుమతి అందజేస్తున్న స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



బహుమతులు అందజేస్తున్న సాక్షి ప్రతినిధులు



నవ్యకు రెండవ బహుమతి



పండుగల ప్రాముఖ్యత తెలుసుకోవాలి

ఒకరోజు ముందుగానే బతుకమ్మ వేడుకను ప్రారంభించడంతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది. ఇలాంటి తెలుగువారి పండుగలు ప్రతి ఒక్కటి జరిపినట్లైతే నేటి యువతకు ఆ పండుగల యొక్క ప్రాముఖ్యత తెలుస్తుంది. ఇంకా మున్ముందు ఎస్పీఆర గ్లోబల్ స్కూల్ సాక్షితో ప్రయాణిస్తూ ఇలాంటి వేడుకలను జరుపుతుంది.

– సొంటి రెడ్డి పున్నారెడ్డి, స్కూల్ చైర్మన్





బతుకమ్మను పేరుస్తున్న మహిళలు

అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం



ఎమ్మెల్యేతో గాంధీనగర్ ఐలా నూతన కార్యవర్గ సభ్యులు

రంగారెడ్డినగర్: గాంధీ నగర్ ఐలా అభివృద్ధికి తన సహకారం ఎప్పడూ ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ 'గాంధీనగర్ ఐలా' నూతన కార్యవర్గం సభ్యులు శనివారం పేట్ బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గాంధీనగర్ ఐలా చైర్మన్ స్వామి గౌడ్, కార్యదర్శి రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి సుధాకర్, సభ్యులు జగదీష్, సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణ దానంతో సమానం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి

నిజాంపేట్: రక్తదానం ప్రాణదానంతో సమానమని బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పార్టీ తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు ఉపయోగపడే మరన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.



రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న మల్లారెడ్డి

విద్యార్థులకు కెరీర్, హెల్త్ ఎడ్యుకేషన్‌పై అవగాహన

నిజాంపేట్: లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఒరాకిల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిజాంపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, హెల్త్ ఎడ్యుకేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోటీ ప్రపంచంలో సరైన కోర్సుల ఎంపిక, లక్ష్య సాధనకు అనుసరించాల్సిన మార్గాల గురించి వివరించారు. అలాగే మంచి ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాలు, రోజువారీ జీవనశైలీలో పాటించాల్సిన అలవాట్లపై వివరించారు. అనంతరం విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ కె.ప్రశాంత్ కుమార్, సాంబశివరావు, ఉపాధ్యాయులు, ఒరాకిల్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సేవాపక్షంలో భాగస్వాములవ్వాలి

జీడిమెట్ల: బీజేపీ చేపట్టిన సేవాపక్షం కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.వాసు అన్నారు. సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు శనివారం సుభాష్‌నగర్ శ్రీకామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయం, ఎస్.ఆర్‌నాయక్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు శాంపూర్ విజేందర్‌రెడ్డి, గొట్టిముక్కల సత్తిబాబు, పోల్కం విఘ్నేష్, గిరిబాబు, సత్య నారాయణ, భద్రయ్య, చిన్నస్వామి, రాంనాయుడు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రంలో..

కేంద్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల కోసం ప్రవేశ పెట్టిన స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్‌ను ఉపయోగించుకోవాలని సుభాష్‌నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అన్నారు. సూరారం కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రలో ప్రవేశపెట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు

ఆదర్శ్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌కు ఎఫ్‌సీబీఏ -2025 ప్రతిష్టాత్మక జీవితకాల అవార్డు



అవార్డు అందుకుంటున్న బ్యాంక్ చైర్మన్ మదనగోపాలస్వామి

కుత్బుల్లాపూర్: ఆదర్శ్ బ్యాంక్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ మదనగోపాలస్వామి ప్రతిష్టాత్మక జీవితకాల పురస్కారం అందుకున్నారు. గోవాలో నిర్వహించిన ఎఫ్‌సీబీఏ -2025లో వినియోగదారులకు అందిస్తున్న డిజిటల్ సేవలకు, సైబర్ దాడుల నుండి కస్టమర్ల నిధులను రక్షించడంతో తీసుకుంటున్న చర్యలకు మదనగోపాలస్వామి జీవితకాల పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997లో స్థాపించిన తమ బ్యాంక్ 1998 నుంచి పనిచేయడం ప్రారంభించిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 36 శాఖల ద్వారా ఎంఎస్ఎంఈ కస్టమర్లు, బలహీన వర్గాల ప్రజలకు రుణాలు అందజేస్తూ వారి ఆర్థిక పురోగాభివృద్ధికి దోహద పడుతున్నామని తెలిపారు. అదే విధంగా డిజిటల్ లెండింగ్, సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ రంగంలో బ్యాంక్‌కు ఎఫ్‌సీబీఏ అవార్డు లభించింది. రుణ ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించడానికి, రుణ డాక్యుమెంటేషన్ మొదలైన వాటిలో కస్టమర్ల అనుభవాన్ని మెరుగుపరచడానికి, రుణ ప్రతిపాదనలు ప్రాసెస్ చేయడానికి తమ బ్యాంక్ డిజిటల్ లెండింగ్ ప్లాట్ ఫామ్‌ను ప్రవేశపెట్టిందన్నారు. బీఓఎం చైర్మన్ వెంకటరత్నం, బ్యాంక్ డైరెక్టర్లు నరసింహారావు, అనిల్‌కుమార్ అవార్డులు అందుకున్నారు.

బతుకమ్మ సంబరాల ఏర్పాట్లేవి?

- మరమ్మతులకు నోచుకోని కుంటలు
- తాత్కాలిక పాండ్‌ల ఏర్పాట్ల ఊసే లేదు
- రూ.18.70 లక్షల నిధులు మంజూరు



గిరినగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద బతుకమ్మ కుంట పరిస్థితి



గురుమూర్తినగర్ కమిటీ హాలు వద్ద శిథిలమైన బతుకమ్మ కుంట, వ్యర్థాలు, బీరు సీసాలు



శ్రీనివాసనగర్ కమ్యూనిటీ భవనం ప్రాంగణంలో పూడుకుపోయిన బతుకమ్మ కుంట

రంగారెడ్డినగర్: తెలంగాణ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బతుకమ్మ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల విషయంలో అధికారుల నిర్వహణ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు తాత్కాలిక పాండ్‌లతో పాటు ఇప్పటికే నిర్మించిన కుంటలకు మరమ్మతులు చేసేందుకు కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు రూ.8.20 లక్షలు, గాజులరామారం సర్కిల్‌కు రూ.10.50 లక్షలు మొత్తం రూ.18 లక్షల 70 వేల నిధులను మంజూరు చేశారు. అయితే మరో రోజు మాత్రం సమయం ఉండటంతో బతుకమ్మ కుంటల ఏర్పాటు, మరమ్మతులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. వెంకట్రామిరెడ్డినగర్‌లోని పోచమ్మ ఆలయం ఎదురుగా ఉన్న బతుకమ్మ కుంటలో విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు దర్శనమిస్తున్నాయి. ఈ కుంటలోనే వెంకట్రామిరెడ్డినగర్, గాంధీనగర్ ప్రాంత మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. ఇక గిరినగర్ ప్రభుత్వ పాఠశాల పనుల నేపథ్యంలో పాఠశాల ముందున్న బతుకమ్మ కుంట నిర్మాణ సామాగ్రితో నిండిపోయింది. గురుమూర్తినగర్ కమ్యూనిటీ హాలును ఆనుకుని ఉన్న బతుకమ్మకుంట శిథిలమై ప్రస్తుతం చెత్త, బీరు సీసాలు దర్శనమిస్తున్నాయి. శ్రీనివాస్‌నగర్ కమిటీ హాల్ ఆవరణలో ఉన్న బతుకమ్మ కుంట పూర్తిగా పూడుకుపోయింది. అధికారులు కాగితాల్లో నిధులు వెచ్చించినట్లు పేర్కొంటున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. తమ ప్రాంతాల్లో బతుకమ్మ కుంటలను తవ్వాలని స్థానిక బస్తీ, కాలనీల అసోసియేషన్‌లు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా అదిగో.. ఇదిగో.. అంటూ కాలయాపన చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అధికారులు ఇంత నిర్లక్ష్యంగా పనిచేయడం తగదని మహిళల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220366
9912348029